మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :185 ఎడిటర్: గొడిశాల సోమయ్య మంగళవారం 03-12-2024 పేజీలు :4 వెల : 2రూ

## ట్రాఫిక్ పోలీస్ అవతారం ఎత్తిన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్..



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్, డిసెంబర్ 2: హైదరాబాద్‌లో ట్యాంక్ బండ్ వద్ద ఆదివారం రాత్రి ఓ కారు భీభత్సం సృష్టించింది. ట్యాంక్ బండ్ వైపు నుంచి వస్తున్న కారు అంబేద్కర్ కూడలి వద్ద అదుపు తప్పి ఒక్కసారిగా ఫుట్ పాత్ పైకి దూసుకుపోయింది. దీంతో వాహనదారులకు అడ్డగా ఉండటంతో అక్కడ భారీగా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. దీంతో ఆదివారం రాత్రి 9 గంటల సమయంలో ఆదర్శనగర్ ఎమ్మెల్యే క్వార్టర్స్ నుంచి యూటర్న్ తీసుకుని సెక్రటేరియట్ వైపు వెళ్తున్న రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తన వాహనం ఆపి దిగి స్వయంగా ట్రాఫిక్‌ను చక్కదిద్దారు. ఆయన సెక్యూరిటీ సిబ్బంది ఫుట్‌పాత్‌పై ఉన్న కారును అక్కడి నుంచి పక్కకు జరిపారు. ఈ లోగా మంత్రి శ్రీధర్ బాబు వ్యక్తిగత సహాయకులు ట్రాఫిక్ పోలీసులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న పోలీసులు దెబ్బతిన్న కారును దూరంగా తీసుకెళ్లి ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. దాదాపు పది నిమిషాల సేపు అక్కడే ఉన్న శ్రీధర్ బాబు ట్రాఫిక్ అవాంతరం తొలగిన తర్వాత బయలు దేరి వెళ్లారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.


## ఆ రూపం వెనుక సీక్రేట్ ఇదేనా..?

నమస్తే హైదరాబాద్ : తెలంగాణ సచివాలయంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతిష్టించబోతున్న తెలంగాణ తల్లి విగ్రహం హైదరాబాద్ నగర శివార్లలలో రేడి అవుతోంది. దీన్ని అత్యంత గోప్యంగా డిజైన్ చేపిస్తోంది.. పెద్ద అంబర్ పేట గండి చేరువు దగ్గరలోని ఓ శిల్పి దీన్ని తయారు చేస్తున్నారు.. తెలంగాణ సచివాలయం ముందు దీని కోసం ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమి పూజ చేశారు. డిసెంబర్ 9 న ఆవిష్కరించడానికి రేడి అవుతున్నారు.. దీనిపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు సీఎం%ా%ఈ ఏడాది ఫిబ్రవరి 4న కేబిటనేట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు ప్రభుత్వం చేసిన ప్రకటన. డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయంలో ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.ప్రస్తుతం ఉన్న తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో కొత్తగా రూపొందిస్తున్న తెలంగాణ తల్లి విగ్రహంపై స్పెషల్ గా ఫోకస్ చేస్తుంది సర్కార్.. దీని కోసం స్వయంగా శిల్పులతో రేవంత్ సమావేశాలు నిర్వహించారు. దాని తర్వాత డిజైన్ ను ఫైనల్ చేశారు.. సగటు తెలంగాణ మహిళ రూపంలో తెలంగాణ తల్లి ఉండనున్నట్లుగా విగ్రహనికి సంబంధించి అన్ని భాధ్యతలు చూస్తున్న ఓ మంత్రి టివి9 తెలుగు తో వివరాలు వెల్లడించారు. తెలంగాణ వ్యవసాయం, బతుకమ్మ, శ్రమ జీవనం, పోరాటం, ఇలా అన్ని సందేశాలు ఇచ్చే విధంగా తెలంగాణ తల్లి విగ్రహన్ని రూపోందిస్తున్నట్లు తెలిపారు. దీని కోసం ఇప్పటికే సీఎం రెండు మూడు సార్లు ఏవరికీ చేప్పకుండా విగ్రహం తయారు చేస్తున్న ప్రాంతానికి వెళ్లి పరిశీలించినట్లు చెప్పారు.ఇక తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయబోయే ప్రదేశంలో పెద్ద ఫౌంటైన్‌ను, రాత్రికాగానే లేజర్ ఫౌంటైన్ ను



ఏర్పాటు చేయనున్నారు. దీన్ని ట్యాంక్ బండ్ పైకి, ఎన్టీఆర్ మార్గ్ లోకి వచ్చే సందర్శకులకు సైతం అనుమతి ఇవ్వనున్నారు.. ఇప్పుడు పెట్టబోయే విగ్రహం కోసం సాదరణ సందర్శకుల కోసం ప్రత్యేక గేటును కూడ ఏర్పాటు చేయనున్నారు. అయితే.. ప్రస్తుతం సర్కార్ ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహిస్తుంది.. డిసెంబర్ 9వ తేదీ వరకు ఉత్సవాలు కొనసాగనున్నాయి..డిసెంబరు 9వ తేదీన కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా.. సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించనున్నారు. సోనియా గాంధీ జన్మదినంతో పాటు ప్రజా పాలన ఏడాది విజయోత్సవాలను ఘనంగా నిర్వహించేలా రేవంత్ రెడ్డి సర్కార్ ప్లాన్ చేసింది.

## మరో రెండు రోజుల్లో 593 మందికి సింగరేణి ఉద్యోగ నియామకపత్రాలు అందజేత



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్, డిసెంబర్ 2: సింగరేణి సంస్థలో ఇటీవల కొత్తగా ఉద్యోగ నియామకాలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ ఉద్యోగాలకు ఎంపికైన 593 మందికి నియామక పత్రాలను సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదగా అందించనున్నారు. డిసెంబరు 4న పెద్దపల్లిలో నిర్వహించే ప్రజాపాలన విజయోత్సవాల సభలో ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి ఎంపికైన వారికి నియామక పత్రాలు అందజేయనున్నారని సింగరేణి సీఎండీ బలరాం ఓ ప్రకటనలో తెలిపారు. విజయోత్సవాల నిర్వహణపై ఆయన తాజాగా సమీక్ష నిర్వహించారు. విజయోత్సవాల్లో భాగంగా సింగరేణిలో కూడా కార్యక్రమాలు జరగనున్నాయి. దీంతో సింగరేణిలో ఘనంగా నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. గత ఏడాది కాలంలో సింగరేణిలో దాదాపు 2,165 మందికి కొత్తగా ఉద్యోగాలు కల్పించామని ఆయన అన్నారు. చరిత్రలో అత్యధికంగా 33 శాతం లాభాల వాటా బోనస్‌ను కార్మికులకు ఈ ఏడాది పంపిణీ చేశామని, దీంతో ఒక్కొక్కరికి రూ. 1,90,000 వరకు లాభాల వాటా అందిందని ఆయన పేర్కొన్నారు. తొలిసారి కాంట్రాక్టు కార్మికులకు సైతం రూ. 5 వేల వరకు లాభాల వాటా పంపిణీ చేశామని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. మరో రెండు రోజుల్లో నిర్వహించనున్న సింగరేణి ఉద్యోగ నియామకపత్రాల పంపిణీ కార్యక్రమాన్ని పండగలా నిర్వహించాలని ఆయన అధికారులను అదేశించారు.

'ఎంపీహెచ్‌ఏల నియామకం చెల్లదు.. ఈ జీవో చట్ట విరుద్ధం'.. తెలంగాణ హైకోర్టు

2002లో జారీ చేసిన మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్(ఎంపీహెచ్‌ఏ) నోటిఫికేషన్ అర్హతల వివాదంపై సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పులు అప్పట్లో పెను ప్రకంపనలు సృష్టించిన సంగతి తెలిసిందే. అయితే ఈ తీర్పులను కాదని నాటి ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం జీవో ద్వారా నియామకాలు చేపట్టడం చెల్లదని తెలంగాణ హైకోర్టు తీర్పు వెలువరించింది. నాటి కోర్టు ఉత్తర్వులతో తొలగించిన 1200 మందిని కాంట్రాక్ట్ పద్ధతిలో తిరిగి విధుల్లోకి తీసుకుంటూ ప్రభుత్వం జారీ చేసిన జీవో 1207 చట్టవిరుద్ధమని వ్యాఖ్యానించింది. 90 రోజుల్లో అర్హులతో కూడిన జాబితా సిద్ధం చేసి నియామక ప్రక్రియ మళ్లీ చేపట్టాలని హైకోర్టు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేసింది. ఈమేరకు జస్టిస్ సుజయ్‌పాల్, జస్టిస్ నామవరపు రాజేశ్వరరావులతో కూడిన ధర్మాసనం తీర్పు వెలువరించింది.

## 'ప్రగతి'తో పరుగులు పెడుతోన్న అభివృద్ధి..



నమస్తే హైదరాబాద్ : ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన డిజిటల్ గవర్నెన్స్ ప్లాట్‌ఫారమ్ ప్రో-యాక్టివ్ గవర్నెన్స్ అండ్ టైమ్లీ ఇంప్లిమెంటేషన్ (%ూ=ూ+ూ×%) ద్వారా మౌలిక సదుపాయాల కల్పన వేగంగా అమలవుతోందని ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం, గేట్స్ ఫౌండేషన్ అధ్యయనాల్లో వెల్లడైంది. 'ప్రగతి ప్లాట్ ఫామ్ దేశవ్యాప్తంగా 340 ప్రాజెక్ట్‌లను వేగవంతం చేసింది. దీని విలువ సుమారు 205 బిలియన్ల డాలర్లు. 'ఇది కీలకమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల రూపకల్పన విషయంలో రెడ్ టేప్ బ్యూరోక్రసీని తగ్గించడానికి వీలు కల్పించింది.

2లో

## ఇందిరమ్మ ఇళ్లపై కీలక నిర్ణయం.



నమస్తే హైదరాబాద్ : ఖమ్మం జిల్లా: ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అన్నీ అమలు చేస్తున్నామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. నేలకొండపల్లి మండలం గువ్వలగూడెంలో అభివృద్ధి కార్యక్రమాలకు ఇవాళ(సోమవారం) మంత్రి పొంగులేటి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి

2లో

## తెలంగాణ ఆ రికార్డ్ సాధించింది.

నమస్తే హైదరాబాద్ : సూర్యాపేట: తమ ప్రభుత్వంతో రాష్ట్రం సమగ్రాభివృద్ధి చెందుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. రుణమాఫీలో తెలంగాణ రికార్డ్ సాధించిందని అన్నారు. 11 నెలల పాలనలో రూ. 22 వేల కోట్ల రుణమాఫీ చేశామని చెప్పారు. రికార్డ్ స్థాయిలో ధాన్యం దిగుబడి సాధిస్తున్నట్లు తెలిపారు. మొట్టమొదటి సారిగా సన్నాలకు బోనస్ ఇస్తున్నామన్నారు. పది నెలల వ్యవధిలో 50 వేల ఉద్యోగ నియామకాలు చేపట్టినట్లు వివరించారు. ఇవాళ(సోమవారం) మోతె మండల కేంద్రంలో రూ. 25 కోట్ల నిధులతో మోతె-మొద్దుల చెరువు రహదారి పనులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి



ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. పెట్రోల్, డీజిల్ బస్సుల స్థానంలో 3,000 ఎలక్ట్రిక్ బస్సులు తీసుకువచ్చినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు.మొదటి విడతలో 1000 బస్సుల తయారీకి ఆదేశాలు ఇచ్చామని.. నగరానికి 250 బస్సులు చేరుకున్నాయని చెప్పారు. కాళేశ్వరం నీళ్లు లేకుండానే అధిక సాగు చేస్తున్నారని చెప్పారు.

2లో

## కవిత మాస్ వార్నింగ్



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్: తమ పార్టీ శ్రేణులపై కేసులు పెట్టి వేధిస్తే ఊరుకోమని బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవిత వార్నింగ్ ఇచ్చారు. కేసీఆర్ మొక్క అని రేవంత్ వ్యాఖ్యానించడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. కేసీఆర్ మొక్క కాదు పీకేయడానికి.. కేసీఆర్ ఒక వేగు చుక్క అని ఉద్ఘటించారు. రేవంత్ గురువులకే చుక్కలు చూపించి..

2లో

# ‘ప్రగతి’తో పరుగులు పెడుతోన్న అభివృద్ధి..

ఇందులో భాగంగా ఇప్పటి వరకు 44 ప్రగతి సమావేశాలు నిర్వహించి మొత్తం రూ. 18.12 లక్షల కోట్లతో 355 ప్రాజెక్టులపై సమీక్షించారు ‘అని డిసెంబర్ 2 న విడుదల చేసిన అధ్యయనంలో వెల్లడించాయి. కాగా తాజా సమావేశంలో రోడ్డు కనెక్టివిటీకి సంబంధించి రెండు, రెండు రైలు, బొగ్గు, విద్యుత్, జలవనరుల రంగాల్లో ఒక్కో ప్రాజెక్టుతో సహా ఏడు ప్రాజెక్టులపై సమీక్ష జరిగింది. ఈ ప్రాజెక్టుల వ్యయం మొత్తం రూ. 76,500 కోట్లకు పైగానే. ఈ ప్రాజెక్టులు 11 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సంబంధించినవి. ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, జార?ండ్, మహారాష్ట్ర, రాజస్థాన్, గుజరాత్, ఒడిశా, గోవా, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, ఢిల్లీలో ఈ ప్రాజెక్టులు ఉన్నాయి. 340 ప్రాజెక్టులలో చాలా వరకు మూడు నుండి 20 సంవత్సరాల వరకు గడువు ముగిసినట్లు కేస్ స్టడీ పేర్కొంది. ప్రగతి ప్లాట్ ఫామ్ లో ప్రాజెక్ట్ పర్యవేక్షణ కోసం డిజిటల్ డ్యాష్‌బోర్డ్ ఉంది. ఇది దశాబ్దాల నుండి నెలల వరకు ఆలస్యాన్ని తగ్గించడంలో సహాయపడింది. 2015లో ప్రారంభించబడిన ప్రగతి ప్లాట్‌ఫారమ్ ప్రజల ఫిర్యాదులను పరిష్కరిస్తుంది, అలాగే ముఖ్యమైన కేంద్ర కార్యక్రమాలను అలాగే రాష్ట్రాలు ఫ్లాగ్ చేసిన ప్రాజెక్టులను పర్యవేక్షిస్తుంది. వాటిని సమీక్షిస్తుంది. అలాగే కేస్ స్టడీ కొన్ని ప్రాజెక్ట్‌లను హైలైట్ చేస్తుంది. జమ్మూ కాశ్మీర్‌లోని చీనాబ్ వంతెన, ఇప్పుడు ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైలు వంతెన, అస్సాంలోని బ్రహ్మపుత్రపై బోగీబీల్ వంతెన, 2018లో పూర్తయింది. జల్ జీవన్ మిషన్, భారతదేశంలోని ప్రతి గ్రామీణ గృహానికి ఇండోర్ ట్యాప్ వాటర్ కనెక్షన్‌లను అందించే కార్యక్రమం. కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ, రాష్ట్ర స్థాయి అమలు చేసే ఏజెన్సీల మధ్య మెరుగైన సమన్వయాన్ని సులభతరం చేయడం ద్వారా ప్రగతి సమీక్షలు ఈ చొరవపై పురోగతిని వేగవంతం చేయడంలో సహాయపడ్డాయి. “ఉదాహరణకు 2021లో జరిగిన ఒక సమీక్ష, ఆరు నెలల వ్యవధిలో నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో కొత్త కుళాయి కనెక్షన్‌ల రేటులో 20 శాతం పెరుగుదలకు దారితీసింది’ అని అధ్యయనం తెలిపింది. ‘2019లో, మొత్తం భారతీయ కుటుంబాలలో కేవలం 17 శాతం మాత్రమే నీటి సరఫరాను కలిగి ఉన్నాయిబీ నవంబర్ 2024 నాటికి, 79 శాతం మంది ఉన్నారు’ అని ఈ అధ్యయనాల్లో తేలింది.

# తెలంగాణ ఆ రికార్డ్ సాధించింది.

రాష్ట్రంలో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సాగు చేశారని తెలిపారు. రైతుల పక్షపాతిగా కాంగ్రెస్ పార్టీ నిలిచిందన్నారు. హాస్టల్ మెస్, డైట్ చార్జీలు పెంపు%౦%ఏడాదిలోనే 50వేల ఉద్యోగాలు భర్తీ చేశామని అన్నారు. ఏడాదిలో కోదాడకు రూ. 400 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. సంక్రాంతి తర్వాత రైతు భరోసా అందించనున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

# కవిత మాస్ వార్నింగ్

రేవంత్ గురువులకే చుక్కలు చూపించి..తెలంగాణ సాధించిన శక్తి కేసీఆర్ అని తెలిపారు. కేసీఆర్ పాలనలో నిధులు వరదలై పారేవని... ఇప్పుడు తెలంగాణలో తిట్లు పారుతున్నాయని ఎమ్మెల్సీ కవిత ఎద్దేవా చేశారు. ఎమ్మెల్సీ కవిత నివాసంలో కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం ఇవాళ(సోమవారం) జరిగింది. ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా అధ్యక్షుడు విద్యాసాగరరావు, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు గుప్పించారు.

# ఇందిరమ్మ ఇళ్లపై కీలక నిర్ణయం.

మీడియాతో మాట్లాడుతూ.. గత సంవత్సరం డిసెంబర్ మూడోతేదీన ఎన్నికల ఫలితాలు వచ్చాయని ప్రజల దీవెనలతో మంత్రిని అయ్యానని గుర్తుచేశారు. ఎన్నికల వరకే రాజకీయాలు, ఆతర్వాత అందరూ ఒక్కటేనని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రజలు నమ్మరని అన్నారు. రైతును రాజును చేయాలని అనేక కార్యక్రమాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టారని ఉద్ఘాటించారు. రూ. 2800 కోట్లు రైతు రుణమాఫీకి విడుదల చేశామన్నారు. రూ. 21 వేల కోట్లు రుణమాఫీ చేశామని చెప్పారు. ఆనాడు కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు రూ. 250లు బోనస్ ఇచ్చిన ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వమని.. ఈనాడు రూ. 500 బోనస్ ఇస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. సంక్రాంతి తర్వాత రైతు భరోసా ఇస్తామని తెలిపారు. ఈనెల 5న ఇందిరమ్మఇళ్లకు సంబంధించిన యాప్ ఒపెన్ చేస్తున్నామని అన్నారు. ప్రతి గ్రామానికి బృందాలు వస్తాయని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇళ్లు ఇస్తామని చెప్పారు. గడిచిన పదేళ్లలో పాలించిన కేసీఆర్ ప్రభుత్వం ప్రజలను మభ్య పెట్టిందని మండిపడ్డారు. రాబోయే నాలుగు సంవత్సరాల్లో ఇళ్లు లేని వారు ఉండరని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు.

# కరెంటు షాక్ తో సైదులు అనే వ్యక్తి మృతి



మేడిపల్లి(నమస్తే హైదరాబాద్) : మేడిపల్లి కమలానగర్ ఏవి ఇన్ఫో ప్రైడ్ లోని శివాలయానికి దైవదర్శనానికి వచ్చిన సైదులు అనే వ్యక్తి కాళ్లు కడుక్కోవడానికి బావి దగ్గరికి వెళ్లిన సైదులు (33)కరెంట్ షాక్ తో మృత్యువాత పడ్డాడు.

# అయ్యప్ప స్వామి పడిపూజలో పాల్గొన్న పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ

నమస్తే హైదరాబాద్( శేరిలింగంపల్లి న్యూస్ ) శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్ డివిజన్ అంజయ్య నగర్ లో నిర్వహించిన అయ్యప్ప పడిపూజా మహోత్సవంలో పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్వామి వారి పడిపూజా మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజలపై అయ్యప్ప స్వామి వారి కృప,చల్లనిచూపు తప్పక ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని స్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బాలింగ్ గౌతమ్ గౌడ్, నర్సింహ



సాగర్, గణపతి, రవిశంకర్, భాస్కర్ రెడ్డి, గోవర్ధన్ ముదిరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ సాదించిన జాటోత్ రామన్న నాయక్



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)దేవరుప్పుల మండలంలోని పడమటి తండా గ్రామానికి చెందిన జాటోత్ బిచ్యా హస్లీ దంపతుల కుమారుడు జాటోత్ రామన్న నాయక్ బాల్యం నుంచి ఉన్నత విద్య వరకు ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో చదివాడు. ఉన్నత చదువులకై పాండిచ్చేరి సెంట్రల్ యూనివర్సిటీలో ఎమ్మెస్సీ కెమిస్ట్రీ పూర్తిచేసి డాక్టరేట్ సాదించాలనే ఒక విజయ సంకల్పంతో ఉస్మానియా యూనివర్సిటీ రసాయన విభాగంలో చేరారు. డాక్టర్ కె. శివకుమార్ ఆధ్వర్యంలో రసాయన శాస్త్రం అనే అంశంపై పరిశోధనలు పూర్తిచేసి డాక్టరేట్ పట్టా పొందారు. రామన్న నాయక్ చేసిన పరిశోధనలు విజయవంతంగా ముగిసినందుకు గాను ఉస్మానియా విశ్వవిద్యాలయం వారు డాక్టరేట్ పట్టాను అందించారు. రామన్న నాయక్ తల్లిదండ్రులు దినసరి కూలీలుగా పని చేస్తూ తన కుమారుడిని ప్రభుత్వ పాఠశాలలో చదివించారు. తన తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని చూసి జీవితంలో ఉన్నత స్థానంలో ఉండాలని అంబేద్కర్ సూచించిన చదువు అనే ఆయుధాన్ని ఉపయోగించుకుని తన జీవితాన్ని ఉన్నతంగా మార్చుకునేందుకు అంచెలంచెలుగా చదివి ఉన్నత స్థానాన్ని పొందారు. ఈ సందర్భంగా రాజన్నను ప్రోత్సహించిన తన తల్లిదండ్రులకు, తన సతీమణి హరిత కు, చిన్ననాటి స్నేహితులకు, బంధుమిత్రులకు, గ్రామ వాసులకు, శ్రేయోభిలాషులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై మరింత బాధ్యత పెరిగిందని ఆయన అన్నారు. పేదరికాన్ని జయించి డాక్టరేట్ సాగించడం పట్ల గ్రామస్తులు బంధుమిత్రులు, రామన్న నాయక్ స్నేన్నిహితులు అభినందించారు.

# డిసెంబర్ 4న మాజీ సి.ఎం. డా. కొణిజేటి రోశయ్య 3వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని ఘనంగా నివాళులర్పిందాం :

## ఎఫ్ఏఐ నేషనల్ ప్రెసిడెంట్ బెల్లి శ్రీధర్

నమస్తే హైదరాబాద్ (హైదరాబాద్ ):డిసెంబర్ 4న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ డాక్టర్ కొణిజేటి రోశయ్యగారి 3వ వర్ధంతి కార్యక్రమం హైదరాబాద్ హైటెక్స్‌లోని హాల్ నెంబర్ - 4లో ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున్న డాఃఎః కొణిజేటి రోశయ్య మెమోరియల్ ఫోరం మరియు ఫెడరేషన్ ఆఫ్ అవోపాస్ ఆఫ్ ఇండియా (ఎఫ్ఏఐ) సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని నేషనల్ ప్రెసిడెంట్ బెల్లి శ్రీధర్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాఃఎః కొణిజేటి రోశయ్య విలువలను స్ఫూర్తిని , చైతన్యాన్ని గుర్తు చేసుకుంటూ అందరూ అదేవిధంగా ఎదగాలని కోరుకుంటూ ఈ ‘చైతన్య స్ఫూర్తి’ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాన్ని చేయాలని తలపెట్టగానే డాఃఎః కొణిజేటి రోశయ్య మెమోరియల్ ఫోరం సభ్యులు సీల్‌వెల్ కార్పోరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ బండారు సుబ్బారావు, ఆర్.ఎస్. బ్రదర్స్ రిటైల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ పొట్టి వెంకటేశ్వర్లు మరియు తదితర సభ్యులు ముందుకు వచ్చిన తరువాత ఫెడరేషన్ ఆఫ్ అవోపాస్ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టడానికి ముందుకు వచ్చామని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, గౌరవ అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, తెలంగాణ రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, మాజీ రాజ్యసభ సభ్యులు టి.జి. వెంకటేష్, ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు టి.జి. భరత్, జీఎమ్ఆర్ గ్రూప్ చైర్మన్ గ్రంథి మల్లిఖార్జునరావు, ఆత్మీయ అతిథులుగా ఆర్యవైశ్య ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, మాజీ శాసనసభ్యులు, రెండు తెలుగు రాష్ట్రాల ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్మన్లు, వివిధ ఆర్యవైశ్య సేవా సంస్థల నాయకులు, ఈ కార్యక్రమానికి



విచ్చేస్తున్నారని అలాగే ఈ సందర్భంగా విద్యారంగం, సేవా రంగం, బిజినెస్ రంగంలో రాణించి ముందంజలో ఉన్నవారి ప్రతిభను గుర్తించి వారిని డాక్టర్ కొణిజేటి రోశయ్య స్ఫూర్తి అవార్డుతో సత్కరిస్తున్నామని, ఈ సందర్భంగా డాఃఎః కొణిజేటి రోశయ్య మెమోరియల్ ఫోరం తరుపున ఆర్థికంగా అవసరాలు ఉన్న వారిని గుర్తించి ఆర్థిక సహాయం, వేద పాఠశాల గురుకులానికి మరియు బ్లైండ్ స్కూల్‌కు ఆర్థిక సహాయం అందజేస్తున్నామని, ఈ కార్యక్రమంలోనే సుమారు 14 వందల మంది స్పెషాలిటీ వైశ్య వైద్యుల పేరు, చిరునామా, సంప్రదించాల్సిన నెంబర్ వారి పూర్తి వివరాలతో కూడిన క్యూఆర్‌కోడ్, వారి ఫోటోతో సహా ప్రింట్ చేయబడిన ‘నేషనల్ వాసవి డాక్టర్స్ డైరెక్టరీ’ అతిథుల చేతులమీదుగా ఈ సమావేశంలో విడుదల చేయడం జరుగుతుందని ఈ డైరెక్టరీలో 11 రాష్ట్రాలలో ఉన్న వైశ్య వైద్యుల వివరాలు అందుబాటులో ఉంచబడ్డాయని ఈ డైరెక్టరీ ప్రచురణకు ఫెడరేషన్ ఆఫ్ అవోపాస్ ఆఫ్ ఇండియా నేషనల్ ప్రెసిడెంట్ బెల్లి శ్రీధర్, సెక్రటరీ జనరల్ కనమర్లపూడి కోటేశ్వరరావు, కమిటీ మెంబర్స్ రమేష్ కె.గ్రంథి, జి. నంబెర్ మల్లు, రాజేంద్రప్రసాద్, డి. నరేష్, డాఃఎః నాగనంధిని మరియు అన్ని రాష్ట్రాల నుండి కో-ఆర్డినేటర్స్ , డాక్టర్ కో-ఆర్డినేటర్స్ కొన్ని నెలలు శ్రమించి ఈ డైరెక్టరీని రూపొందించడం జరిగిందని, అత్యవసరమైన ఈ డైరెక్టరీని ఎఫ్ఏఐ అవోపావారు అన్ని వైశ్య సంస్థలకు, ట్రస్టులకు, దేవాలయాలకు, అన్నదాన సత్రాలకు, హాస్టల్స్‌కు, వైశ్య పత్రికల వారికి ఉచిత ఆవిష్కరించినరోజే అందజేయబడుతుందని. ప్రతి సంస్థ తరుపున వారి అధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారులు డిసెంబర్ 4న జరిగే కార్యక్రమంలో పాల్గొని ఈ డైరెక్టరీని తీసుకొని వారి సంస్థలో ఉంచి, సమాజంలోని అందరి సభ్యులకు ఈ డాక్టర్స్‌ను వివరాలు అందుబాటులో ఉంచగలరని, డిసెంబర్ 4 నాడు ఈ డైరెక్టరీని అన్ని వైశ్య సంస్థలకు ఎఫ్ఏఐ- అవోపా ద్వారా ఉచితంగా ఇవ్వబడుతుంది. వెలకట్టలేనిది ఈ డాక్టర్స్ డైరెక్టరీ అని, వెలకట్టాలంటే అది రూఃఎః 1200/- పైనే ఉంటుందని, కనిపించే దైవం వైద్యుడని ఎవరైన ఈ డైరెక్టరీ పొందాలనుకునేవారు గోగుల్ ఫామ్‌లో వారి వివరాలు పొందబర్చగలరని దీనికి సంబంధించిన వివరాలు ఈ క్రింది వెబ్‌సైట్‌లో పొందుపర్చామని ఫెడరేషన్ ఆఫ్ అవోపాస్ ఆఫ్ ఇండియా నేషనల్ ప్రెసిడెంట్ బెల్లి శ్రీధర్ తెలియజేశారు.

# బలహీనపడినా వెనక్కి తగ్గని తుపాను..

గత వారం రోజులుగా దడ పెట్టిస్తున్న ఫెంగల్ తుపాను ఎట్టకేలకు శాంతించింది. ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి వద్ద తీరం దాటింది. అయినా దీని ప్రభావం 6 గంటలకు పైగా భీభత్సం సృష్టించింది. ఆదివారం సాయంత్రానికి తీవ్ర వాయుగుండంగా బలహీనపడింది. ప్రస్తుతం ఇది పుదుచ్చేరి సమీపంలోని కడలూరుకు 30 కిలోమీటర్లు, విల్లుపురానికి 40 కిలోమీటర్లు, చెన్నైకి 120 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. సోమవారం రాత్రికి మరింత బలహీనపడి వాయుగుండంగా మారనుంది. ఆ తర్వాత అల్పపీడనంగా మారి నిర్వీర్యం అవుతుందని వాతావరణ శాఖ వివరించింది. ఫంగల్ తుపాను ప్రభావంతో ఏపీలో పలు ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురిశాయి. చిత్తూరు, తిరుపతి, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాల్లో ఆదివారం భారీ వర్షాలు కురిశాయి. కోస్తా జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు పడ్డాయి. గడచిన 24 గంటల్లో తిరుపతి జిల్లా పుత్తూరులో అత్యధికంగా 18.7 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. అదే జిల్లాలోని రాచలపాలెంలో 15.2 సెంటీమీటర్ల వర్షం కురిసింది. ఇక డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోనలో 10 సెంటీమీటర్ల వర్షం కురిసింది. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల కారణంలో తిరుపతి జిల్లాలోని లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి

# పర్వతాపూర్ సర్వేనెం,1,10,11 లో కబ్జాకు గురైన స్మశాన వాటికను సందర్శించిన హైడ్రా అధికారులు ...!





మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కాదేదీ కబ్జాకు అనర్హం అన్నట్లుగా స్మశాన వాటికలో ఖాళీ స్థలాలను గతంలో కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపట్టారు. మా వారి గోరీలను వదిలేయండి వారి జ్ఞాపకాలను అందులో చూసుకుంటాం అంటూ అందరి కాళ్ళు పట్టుకొని బ్రతిమిలాడినా 100 రోజులు దీక్షలు, ధర్నాలు చేసిన కనికరించని కబ్జాకొరులు అధికారులు కలిసి చుట్టూ గోడ కట్టి కనీసం దారికూడా లేకుండా పూర్వీకుల గోరీలకే బొంద పెట్టిన సంగతి అందరికీ తెలిసిందే... పర్వతాపూర్ సర్వే నెం 1. 10 11లో 3 ఎకరాల్లో స్మశాన వాటికలో ఇప్పటికే ఖాళీ స్థలం కబ్జాకు గురై వెంచర్ వెలిసింది.

స్మశాన వాటికలో నిర్మించిన ఇండ్లను అమ్ముకుంటూ కొందరు వ్యాపారం చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. స్మశాన వాటిక స్థలం కబ్జా విషయంపై అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకు వెళ్లినా చివరికి మిగిలింది శూన్యం. అడ్డుకోవాల్సిన మున్సిపల్, రెవెన్యూ అధికారులు మా పూర్వీకుల గోరీలపై తారు పోసి వారి ఇంట్లోని వారికి రక్తపు కూడు తినిపించి ఆనందంగా జీవితాన్ని గడుపుతున్నారు. ఈ రోజు చీకటి ముసిరినా... మరుసటి రోజు వెలుగొస్తుంది అనే ఆశతో అలుపెరగని పోరాటం చేస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు మజార్ నాయకత్వంలో మైనార్టీ సోదరులు మొక్కవోని దీక్షతో క్రింది స్థాయి నుండి పై స్థాయివరకు ప్రతి అధికారికి వినతిపత్రాలు అందజేస్తూ వచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో చెరువులు,ప్రభుత్వ భూములు పరిరక్షణలో భాగంగా కబ్జాలు,అక్రమ నిర్మానాలను ఉక్కపాదం లక్ష్యంతో ఏర్పాటు చేసిన హైడ్రా తో తిరిగి తమవారి సమాధులు తమకు చూసుకునే అవకాశం దక్కుతుందనే ఆశతో హైడ్రా అధికారులకు సంప్రదించారు. ఇందులో భాగంగా హైడ్రా అధికారులు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పర్వతాపూర్ లోని సర్వే నెం 1 10 11 లో కబ్జాకు గురైన స్మశానవాటిక ను ఈరోజు హైడ్రా అధికారులు సందర్శించారు. వివరాలు అడిగితెలుకొని పూర్తి నివేదికను హైడ్రా కమీషనర్ గారికి సమర్పిస్తామని తెలిపారు.


కబ్జాకు గురైన స్మశానవాటిక ను రక్షించి తిరిగి మా పూర్వీకుల సమాదులను చూసుకునే భాగ్యం కలిగించాలని హైడ్రా అధికారులను బాధితులు కోరారు.త్వరలోనే హైడ్రా కమీషనర్ పర్యటించి తగిన చర్యలు తీసుకుంటారని ఆశిద్దాం.

# విద్యుత్ షాక్ తో మహిళ మృతి



నాగారం,నమస్తే హైదరాబాద్:(డిసెంబర్ 2) విద్యుత్ షాక్ తో మహిళ మృతి చెందిన సంఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే నాగారం మండల పరిధిలోని ఈటూరు గ్రామ ఆవాస ప్రాంతమైన ప్రగతి నగర్ లో ఆదివారం రాత్రి 8 గంటల సమయంలో పశువుల కొట్టంలో పాడి గేదెలకు పాలు పిండడానికి వెళ్ళగా పశువుల కోసం వేసిన రేకుల కొట్టమునకున్న ఇనుప స్తంభానికి విద్యుత్ తీగ తాకి కరెంటు ఉండడంతో ఆ స్థంభం తగిలి గంట గీత (49) విద్యుత్ షాక్కు గురై అక్కడికక్కడే మరణించడం జరిగింది అని తన భర్త గంట రామానుజన్ రెడ్డి తండ్రి మధుసూదన్ రెడ్డి ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై ఐలయ్య ఘటన స్థలానికి వెళ్లి కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు. మృతురాలికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# దేవాలయ కమిటీ చైర్మన్ రాపర్తి కర్నాకర్ గౌడ్ మరియు దేవాలయ కమిటీ సభ్యులను సన్మానించిన.... ఉప్పల లింగస్వామి






నమస్తే హైదరాబాద్ :
నారాయణపురం మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ సురమాంబదేవి- కంట మహేశ్వర స్వామి దేవాలయం గత కొద్ది రోజుల క్రితం నిర్వహించినటువంటి కళ్యాణ మహోత్సవం మరియు బోనాల పండగ విజయవంతం కావడంతో ఈరోజు పదర్ పండగ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు దేవాలయ కమిటీ చైర్మన్ రాపర్తి కర్నాకర్ గౌడ్ మరియు దేవాలయ కమిటీ సభ్యులను శాలువాతో సన్మానించిన నారాయణపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ యొక్క కార్యక్రమంలో వివిధ కమిటీల గౌడ సంఘం సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# గ్రూప్ 2 వాయిదా వేయాలంటూ హైకోర్టులో పిటీషన్!




హైదరాబాద్, డిసెంబర్ 2: తెలంగాణ గ్రూప్ 2 వాయిదా వేయాలంటూ రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. అయితే ఒకవైపు పరీక్ష తేదీలు సమీపిస్తున్నా దీనిపై రేవంత్ సర్కార్ ఏ మాత్రం స్పందించడం లేదు. దీంతో విసిగెత్తిపోయిన నిరుద్యోగులు హైకోర్టు తలుపుతట్టారు. ఒకే రోజు రెండు పరీక్షలు ఉన్నందున ఏ పరీక్ష రాయాలో తెలియక అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. ఆర్ఆర్బీ పరీక్ష తేదీలోనే టీజీపీఎస్సీ గ్రూప్ 2 పరీక్షలు కూడా ఉన్నాయి. వీటిల్లో ఏదైనా ఒకటి వదులుకుని మరో పరీక్ష రాయవల్సిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో గ్రూప్-2 పరీక్షలను వాయిదా వేయాలని డిమాండ్ చేస్తున్న అభ్యర్థులు ఆఖరుకు న్యాయపోరాటానికి సిద్ధమయ్యారు. ప్రభుత్వం పట్టించుకోకపోవడం, కనీసం తమ గోడును వినకపోవడంతో ఈ మేరకు సోమవారం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసేందుకు సిద్ధమవుతున్నారు.గ్రూప్ 2కు సంబంధించిన షెడ్యూల్‌ను ఇప్పటికే టీజీపీఎస్సీ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ షెడ్యూల్ ప్రకారం డిసెంబర్ 15, 16 తేదీల్లో గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించనున్నారు. మొత్తం 4 పేపర్లకు ఈ పరీక్షలు జరగనున్నాయి. ఆయా రోజుల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పేపర్ 1, 3 పరీక్షలు, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు పేపర్ 2, 4 పరీక్షలు నిర్వహించనున్నారు. అయితే గ్రూప్-2 సర్వీసు పరీక్ష తేదీలోనే రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (%==దీ%) పరీక్షనూ నిర్వహిస్తోంది. 16న ఈ పరీక్ష జరగనుంది. మొత్తం 7,951 జూనియర్ ఇంజినీరింగ్(జేఈ) పోస్టులను రైల్వేశాఖ ఈ పరీక్ష నిర్వహిస్తుంది. బీటెక్, డిగ్రీ అర్హతలున్న వారు ఈ పోస్టులకు పోటీపడుతున్నారు. ఇదే బీటెక్ అర్హత గల వారు గ్రూప్ 2కు కూడా దరఖాస్తు చేసుకున్నారు. అటు గ్రూప్-2, ఇటు ఆర్ఆర్బీ రెండు పరీక్షలు రాసే వారు రాష్ట్రంలో 20 మందికిపైగా ఉన్నట్టుగా తేలింది. దీంతో ఒకే రోజు రెండు పరీక్షలుండటంతో గ్రూప్ 2 పరీక్షలను వాయిదా వేయాలని కోరుతూ అభ్యర్థులు ఇటీవలే టీజీపీఎస్సీ చైర్మన్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు. అయినా పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తుండటంతో చేసేదిలేక పోరుబాట పట్టారు. వీరు సోమవారం హైకోర్టులో పిటిషన్‌ను దాఖలు చేయనున్నారు. గ్రూప్ 2కు సంబంధించిన షెడ్యూల్‌ను ఇప్పటికే టీజీపీఎస్సీ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ షెడ్యూల్ ప్రకారం డిసెంబర్ 15, 16 తేదీల్లో గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించనున్నారు. మొత్తం 4 పేపర్లకు ఈ పరీక్షలు జరగనున్నాయి. ఆయా రోజుల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పేపర్ 1, 3 పరీక్షలు, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు పేపర్ 2, 4 పరీక్షలు నిర్వహించనున్నారు. అయితే గ్రూప్-2 సర్వీసు పరీక్ష తేదీలోనే రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (%==దీ%) పరీక్షనూ నిర్వహిస్తోంది. 16న ఈ పరీక్ష జరగనుంది. మొత్తం 7,951 జూనియర్ ఇంజినీరింగ్(జేఈ) పోస్టులను రైల్వేశాఖ ఈ పరీక్ష నిర్వహిస్తుంది. బీటెక్, డిగ్రీ అర్హతలున్న వారు ఈ పోస్టులకు పోటీపడుతున్నారు. ఇదే బీటెక్ అర్హత గల వారు గ్రూప్ 2కు కూడా దరఖాస్తు చేసుకున్నారు. అటు గ్రూప్-2, ఇటు ఆర్ఆర్బీ రెండు పరీక్షలు రాసే వారు రాష్ట్రంలో 20 మందికిపైగా ఉన్నట్టుగా తేలింది. దీంతో ఒకే రోజు రెండు పరీక్షలుండటంతో గ్రూప్ 2 పరీక్షలను వాయిదా వేయాలని కోరుతూ అభ్యర్థులు ఇటీవలే టీజీపీఎస్సీ చైర్మన్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు. అయినా పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తుండటంతో చేసేదిలేక పోరుబాట పట్టారు. వీరు సోమవారం హైకోర్టులో పిటిషన్‌ను దాఖలు చేయనున్నారు.

ఎన్నో ఏళ్ల తర్వాత ఆర్ఆర్బీ జూనియర్ ఇంజినీర్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదలైందని, అలాగే సుమారు ఏడేళ్ల తర్వాత గ్రూప్ 2 నోటిఫికేషన్ సైతం వచ్చిందని.. ఏది వదులుకున్నా తమకు తీరని అన్యాయం జరుగుతుందని.. రెండు ముఖ్యమైన పరీక్షలేనని అభ్యర్థులు చెబుతున్నారు. అందుకే గ్రూప్ 2 పరీక్షలను వాయిదావేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం.. ప్రభుత్వం మాత్రం మొండి వైకరితో తమ గోడు పట్టించుకోవడం లేదని, విధిలేని పరిస్థితుల్లో మేం హైకోర్టును ఆశ్రయించాలని నిర్ణయం తీసుకున్నామని చెబుతున్నారు. ఇప్పటికే మూడు సార్లు వాయిదాపడిన గ్రూప్ 2 పరీక్ష మరోసారి వాయిదా పడుతుందో లేదో.. దీనిపై కోర్టు ఏ విధంగా స్పందిస్తుందో వేచి చూడాలి.

# ఎటు నుంచి వచ్చి మీద పడుతుందో..

కొమురంభీం జిల్లాలోని కాగజ్ నగర్, సిర్పూర్ మండలాల్లో సంచరిస్తున్న పెద్దపులి స్థానిక జనాన్ని భయాందోళనకు గురి చేస్తోంది. ఈ మ్యాన్ ఈటర్ ఇప్పుడు ఇక్కడు సంచరిస్తోందా? లేక మహారాష్ట్రకు వెళ్లిపోయిందా? అనేది అంతుచిక్కడం లేదు. అయితే అటవీశాఖ అధికారులు మాత్రం మహారాష్ట్రకు వెళ్లిపోయిందని భావిస్తున్నామని చెబుతున్నారు. మూడు రోజులుగా 20 బృందాలు అడవిలో పులి కోసం గాలిస్తున్నాయి. ఇటిక్యాల్ పాడ్ నుంచి పెద్దబండ మీదుగా చీలపల్లి , ఆరగూడ వైపు వెళ్లినట్టు గుర్తించామని చెబుతున్నారు. మహారాష్ట్రలోని చంద్రపూర్ జిల్లా అంతర్గాంలో ఓ పశువుపై పులిదాడి చేసింది. ఆరగూడ నుంచి మహారాష్ట్ర అంతర్గాం పది కిలోమీటర్ల దూరంలో ఉంది. దీంతో ఈ పులి ఆ పులి ఒకటే అని భావిస్తున్నామంటున్నారు ఆసిపాబాద్ %ణఖీూ% నీరజ్ కుమార్. అయితే కొమరంభీమ్ జిల్లాలోని ప్రజలు మాత్రం పులి విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.నవంబర్ 29న గన్నారం గ్రామానికి చెందిన మోర్లే లక్ష్మిపై పులి దాడి చేయడంతో మృతి చెందింది. ఆ తర్వాత రోజు దుబ్బగూడలో సురేష్ అనే రైతుపై దాడి చేసింది. దీంతో పులి వరుసగా దాడులు చేయడంతో కొమరంభీమ్ జిల్లాలోని జనం భయంతో వణికిపోతున్నారు. పులిని బంధించేందుకు అటవీశాఖ అధికారులు ఏర్పాట్లు చేశారు. అయితే మ్యాన్ ఈటర్ మహారాష్ట్రకు వెళ్లినట్టు భావిస్తున్నారు. అయితే ఈ పులి ప్రవర్తన వింతగా ఉందంటున్నారు. పొరుగున ఉన్న మహారాష్ట్ర అడవుల్లోకి ప్రవేశించేందుకు ప్రయత్నించి మళ్లీ తెలంగాణ అడవుల్లోకి వస్తోందన్నారు. ఆదివారం సిర్పూర్ (టి)లోని పెద్దబండ, ఇటిక్యాలపహాడ్ గ్రామాల సమీపంలో కనిపించిందని%ా% దాని పగ్‌మార్క్‌లు ఒక చెట్టు దగ్గర రికార్డ్ అయ్యాయని.. పులి పర్యవేక్షించే బృందంలో భాగమైన అటవీ అధికారి తెలిపారు.

# సినిమా



# కెరీర్ పీక్స్‌లో ఉండగానే నటనకు గుడ్ బై..



బాలీవుడ్ నటుడు విక్రాంత్ మాస్సే నటనకు రిటైర్మెంట్ ప్రకటించి అందరికీ షాక్ ఇచ్చాడు. 2025లో విడుదల కానున్న తన రెండు సినిమాలు తన చివరి సినిమాలని, ఆ తర్వాత విరామం తీసుకుంటానన్నాడు విక్రాంత్. వెర్సటైల్ యాక్టర్ గా ఫుల్ క్రేజ్, చేతి నిండా సినిమాలు ఉన్న సమయంలోనే ఇలా నటనకు గుడ్ బై చెబుతూ విక్రాంత్ తీసుకున్న నిర్ణయం వెనక కారణాలను విశ్లేషిస్తున్నారు చాలా మంది. అదే సమయంలో అతని జీవన శైలి, ఆస్తుల వివరాలను ఆరా తీస్తున్నారు. విక్రాంత్ తన నట జీవితాన్ని బుల్లితెరతో ప్రారంభించాడు. ఆ తరువాత బాలీవుడ్, ఓటీటీల్లో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నాడు. ప్రస్తుతం విక్రాంత్ సినిమా 'ది సబర్మతి రిపోర్ట్' దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సైతం ఈ సినిమాను చూసి ప్రశంసలు కురిపించారు. ఇదే కాదు ఇప్పటివరకు విక్రాంత్ నటించిన సినిమాలన్నీ విమర్శకుల ప్రశంసలు అందుకున్నవే.కాగా 37 ఏళ్ల విక్రాంత్ ఇప్పటివరకు తన కెరీర్‌లో కీర్తితో పాటు కోట్లాది ఆస్తులను సంపాదించాడు. ఈ టైమ్స్ ప్రకారం, విక్రాంత్ ఆస్తుల నికర విలువ రూ.20 కోట్ల నుంచి రూ.26 కోట్ల వరకు ఉండొచ్చని తెలుస్తోంది. విక్రాంత్ ఒక్కో సినిమాకు కోటి నుంచి రూ.2 కోట్లు పారితోషికం తీసుకుంటున్నాడు. తన సంపాదనలో ఎక్కువ భాగం సినిమాలు, వెబ్ సిరీస్ లతో పాటు బ్రాండ్ ఎండార్స్‌మెంట్‌లు సోషల్ మీడియా హ్యాండిల్స్ నుంచి వచ్చిందే. ఇక 2020లో, విక్రాంత్ ముంబైలో సముద్రానికి ఎదురుగా ఉన్న విలాసవంతమైన ఇంటిని కూడా కొనుగోలు చేశాడు. అతను తన భార్య శీతల్ ఠాకూర్, కుమారుడు వరదన్‌తో కలిసి ఇక్కడ నివసిస్తున్నాడు.

# పండు, తొక్క మాత్రమే కాదు, దానిమ్మ ఆకులతో ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయో తెలుసా?



దానిమ్మ ఆకులో విటమిన్ సి, కాల్షియం, మెగ్నీషియం, పోటాషియం, ఐరన్, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ పదార్థాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతాయి. రక్తంలో ఉన్న కొలెస్ట్రాల్, ట్రిగ్లిసెరైడ్లను తగ్గించి, రక్తపోటు నియంత్రించడంలో సహాయపడుతాయి. దానిమ్మ ఆకుల్లో ఉండే యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ పదార్థాలు క్యాన్సర్‌కు కాణమయ్యే కణాలను త్వరగా పెరగకుండా ఆపటంలో సహాయపడుతాయి. దానిమ్మ ఆకులు రొమ్ము క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్, పెద్దప్రేగు కాన్సర్ ల చికిత్సలో కూడా సహాయపడుతాయి .దానిమ్మ ఆకుల కషాయాన్ని ఆయుర్వేదంలో కుష్టు వ్యాధి, చర్మ వ్యాధులను నయం చేయడానికి ఉపయోగిస్తారు. దురద, తామర వంటి చర్మ సంబంధిత వ్యాధులతో బాధపడుతుంటే దానిమ్మ ఆకులను పేస్ట్ చేసి రాసుకుంటే నయమవుతుంది. అంతేకాకుండా శరీరంపై పుండ్లు, గాయాలు త్వరగా తగ్గుతాయి. రోజుకు రెండుసార్లు తీసుకుంటే, సీజనల్ దగ్గు, జలుబు సమస్య నుండి కూడా ఉపశమనం పొందవచ్చు. అజీర్ణం, మలబద్ధకం, గ్యాస్, విరేచనాలు వంటి సమస్యలు తరచుగా వస్తుంటే దానిమ్మ ఆకుల రసాన్ని రోజుకు రెండుసార్లు సేవించవచ్చు.

అలాగే, చెవి ఇన్ఫెక్షన్లతో బాధపడేవారు దానిమ్మ ఆకులను ఉపయోగించవచ్చు. ఈ ఆకు రసాన్ని నువ్వులు లేదా ఆవనూనెతో కలిపి రెండు చెవుల్లో 2 చుక్కలు వేస్తే చెవి నొప్పి, ఇన్ఫెక్షన్లు తగ్గుతాయి. నోటి దుర్వాసన, చిగుళ్ల సమస్య, నోటిపూత ఉంటే దానిమ్మ ఆకుల రసాన్ని నీళ్లలో కలిపి ఆ నీటితో పుక్కిలించాలి. ఇది నోటి సమస్యలను నివారిస్తుంది.దానిమ్మ ఆకులులో ఉన్న విటమిన్ సి, ఆంటియాక్సిడెంట్లు జుట్టు, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచటంలో సహాయపడుతాయి. దానిమ్మ ఆకులు జుట్టు ను బలంగా, చక్కని రంగులో ఉంచటంలో సహాయపడుతాయి. దానిమ్మ ఆకులు చర్మాన్ని మెరిసే క్రిమ్ లాగా ఉపయోగించవచ్చు. ముఖం మీద మొటిమలు తగ్గడానికి ఒక మంచి చిట్కా ఏమిటంటే దానిమ్మ ఆకులను పేస్ట్ చేసి మొటిమల మీద రాసుకోవాలి.

# స్వల్పంగా దిగి వచ్చిన పసిడి..





భారతీయులు పసిడి ప్రియులు. పండగలు, పర్వదినాలు, పెళ్ళిళ్ళు అంటూ ఏదోక సందర్భంలో అంటే ఏడాది పొడవునా బంగారం, వెండిని కొనుగోలు చేస్తూనే ఉంటారు. దీంతో మన దేశం బంగారాన్ని ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటూనే ఉంటుంది. ప్రాతాలను బట్టి బంగారం ధరలు వేరు వేరుగా ఉంటాయి. దేశంలో రాష్ట్రాలను బట్టి బంగారం, వెండి ధరల్లో వ్యత్యాసం ఉంటుంది. ప్రస్తుతం పెట్టుబడిదారులు బంగారాన్ని పెట్టుబడిగా భావిస్తున్నారు. దీంతో దేశంలో నిన్నటితో పోల్చితే ఈరోజు (డిసెంబర్ 2వ తేదీ సోమవారం) 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాము రూ. 7,1490లు ఉండగా.. 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాముల ధర రూ. 7,7990. లు గా ఉంది. ఈ రోజు తెలుగు రాష్ట్రాలలోని ప్రముఖ నగరాలతో పాటు.. దేశంలోని ప్రముఖ నగరాల్లో ఈరోజు బంగారం ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం..హైదరాబాద్ మార్కెట్లో ఈరోజు 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 10 రూపాయలు ధర రూ.77,990 స్థాయికి చేరుకుంది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రేటు రూ. 71,490లుగా కొనసాగుతోంది. ఇవే ధరలు ఏపీ, తెలంగాణాలో ప్రధాన నగరాలైన విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు, పొద్దుటూరు, కరీంనగర్, వరంగల్ నగరాల్లో కొనసాగుతున్నాయి.దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 24 క్యారెట్స్ గోల్డ్ 10 గ్రాముల ధర రూ. 77,990 ఉండగా.. 22 క్యారెట్స్ పసిడి ధర రూ. 71,490లుగా కొనసాగుతోంది.

దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్స్ గోల్డ్ 10 గ్రాముల ధర రూ. 78, 140, ఉండగా.. 22 క్యారెట్స్ పసిడి ధర రూ. 71,640 ఉంది.

బెంగళూరులో 24 క్యారెట్స్ గోల్డ్ 10 గ్రాముల ధర రూ. 77,990, ఉండగా.. 22 క్యారెట్స్ పసిడి ధర రూ. 71,490 ఉంది.


చెన్నైలో 24 క్యారెట్స్ గోల్డ్ 10 గ్రాముల ధర రూ. 77,990, 22 క్యారెట్స్ పసిడి ధర రూ. 71,490

కేరళలో 24 క్యారెట్స్ గోల్డ్ 10 గ్రాముల ధర రూ. 77,990, 22 క్యారెట్స్ పసిడి ధర రూ.. 71,490

వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..

బంగారం బాటలోనే వెండి పయనిస్తోంది. దీంతో వెండి ధర కూడా కిలోకు 100 రూపాయల మేర తగ్గింది. ఈ నేపథ్యంలో ఈ రోజు (డిసెంబర్ 2 వ తేదీ సోమవారం) వెండి ధరలు తెలుగు రాష్ట్రాలలోని ప్రధాన నగరాలలో లక్ష దిగువకు చేరుకుంది. ఈ రోజు కిలో వెండి రూ. 99,900 కొనసాగుతోంది. అయితే డిల్లీ, ముంబై, కోల్ కతా, బెంగలూరు వంటి నగరాల్లో ఈ రోజు కిలో వెండి ధర రూ. 91,400లుగా కొనసాగుతోంది.

# ఆ హీరోయిన్‌తో కోహ్లీకి ఎఫైర్..



భారత క్రికెటర్ విరాట్ కోహ్లీకి ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది అభిమానులు ఉన్నారు. అభిమానుల ప్రేమ క్రికెట్ మైదానంలో స్పష్టంగా కనిపిస్తుంది. విరాట్ కోహ్లి అంటే అభిమానులు ఎంతో ప్రేమను చూపిస్తుంటారు. విరాట్ కోహ్లీకి బాలీవుడ్‌లోనూ ఫ్యాన్ ఫాలోయింగ్ కనిపిస్తోంది. విరాట్ కోహ్లీ అభిమానుల జాబితాలో బాలీవుడ్ బ్యూటీలు కూడా ఉన్నారు. విరాట్ కోహ్లీ భార్య అనుష్క శర్మ కూడా బాలీవుడ్ స్టార్ నటి. అదే సమయంలో, బాలీవుడ్ ప్రముఖ నటి తమన్నా భాటియా ప్రకటన సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అందులో ఆమె విరాట్ కోహ్లీ కోసం ప్రత్యేకంగా కొన్ని విషయాలు వెల్లడించింది. అసలు విషయం ఏంటో ఇప్పుడు చూద్దాం..భారతదేశం గర్వపడేలా చేసిన కింగ్ కోహ్లీ %-% తమన్నా భాటియా..

భారత క్రికెటర్ విరాట్ కోహ్లి ప్రస్తుతం ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్నారు. బోర్డర్- గవాస్కర్ ట్రోఫీకి ముందు ఆస్ట్రేలియా గడ్డపై విరాట్‌కు ఘనస్వాగతం లభించింది. దీన్ని బట్టి విరాట్ కోహ్లీ భారత్‌లోనే కాదు ప్రపంచం మొత్తం మీద ఆధిపత్యం చెలాయిస్తున్నాడని స్పష్టమవుతోంది. అదే సమయంలో, బాలీవుడ్ స్టార్ నటి తమన్నా భాటియా ప్రకటన సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీనిలో ఆమె విరాట్ కోహ్లీని భారతదేశం గర్వించే కింగ్ కోహ్లీ అంటూ పిలిచింది. విరాట్ కోహ్లీని చూసి యావత్ భారతదేశం గర్విస్తోంది. ఆస్ట్రేలియా ప్రధాని కూడా విరాట్ కోహ్లీపై ప్రశంసలు కురిపించిన సంగతి తెలిసిందే.

విరాట్ కోహ్లీ, తమన్నా భాటియాల వ్యవహారం..

నిజానికి, 2012లో తమన్నా భాటియా, విరాట్ కోహ్లీల ఎఫైర్ గురించిన వార్తలు వినిపించాయి. వీరిద్దరూ 2012లో ఓ యాడ్‌లో పనిచేశారు. అయితే, తమన్నా 2018 సంవత్సరంలో ఈ పుకార్లను కొట్టిపారేసింది. తాను, విరాట్ కలిసి ఒక యాడ్‌లో నటించామని, ఆ తర్వాత మేం ఇద్దరం ఎప్పుడూ కలవలేదని తమన్నా చెప్పుకొచ్చింది. విరాట్‌తో అడ్వర్టైజ్‌మెంట్ షూట్ చేయడం ఓ సరదా అనుభవం అని తమన్నా చెప్పింది. తమన్నా భాటియా, విరాట్ కోహ్లీల వ్యవహారం కేవలం పుకారు మాత్రమే. వీరిద్దరూ ఈ రూమర్స్‌ను పూర్తిగా తిరస్కరించారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..

NH paper 03-12-24 (4).pmd 4 12/3/2024, 6:08 AM